# అదిగదిగో చందమామ

## పులికంటి కృష్ణారెడ్డి

చెట్టు కింద కూర్చుని చెప్పులు కుట్టుకొంటూ ఉండిన ముత్యాలు గుండె ముత్యాల పందిరే అయింది— ఆ పాట వింటూ ఉంటే!

పాట మైమరుపులో ముత్యాలు చేతిలో 'ఆరె' ఆగింది. ఉన్నట్లుండి ఏదో అడ్డు పడ్తే ఆగిన తెల్లచీమల బారులా కుదుతున్న కుట్టు ఆగింది. అంతసేపు ఎడమ చేతివేళ్ళతో కలగలసి ఆడుకుంటూ ఉండిన తెల్లని నూలు దారం అలుపు తీర్చుకొంటూ ఉంది. అతని అరికాలి కింద చెప్పు మాత్రం కలిగిన వాడి కాలిని అలంకరించాలని ఆతురత పడుతున్నట్లుంది!

ముత్యాలు దృష్టి తన ముందు గువ్వలా వొదిగి కూర్చున్నట్లున్న బుల్లి ట్రాన్సిస్టర్‌పై నిలిచింది.

ట్రాన్సిస్టర్‌లో నుండి పాట శ్రావ్యంగా వినిపిస్తూ ఉంది.

"గాలోనలకే తలలొగ్గేసీ
ఉన్నోళ్ళకే సేతులొగ్గేసీ
బడికీ వాడికీ వొదగని కూనల
పలికొదిలేసీ కువిలేవాడా!"

తన కోసరమే తన్నుద్దేశించే ఆ పాట పాడుతున్నట్లు తోచేసరికి ముత్యాలు భారంగా ఒక్క నిట్టూర్పు విడిచినాడు.

"సీవకున్న దొక్కపుట్టేరా
పిన్న గువ్వకున్న దొక్కగూడురా
తోడుండీ గూడేలేనీ
రోడ్డు బతుకులే వదలరా!"

"నిజవే గదా! పొగులంతా యాడేడ తిరిగి తిందోసీవ. రేత్రయ్యేకుందికి పుట్టసేరు కుంటుంది. గువ్వకూడా అంతేకదా! కడుపాత్రం. యాడేడ తిరిగినా ఎట్టెట్ట తిరిగినా పొద్దుకుంకే కుందికి గూడుసేరు కుంటుంది. కానీ నా బతుకట్లాకాకపాయెనె! పుట్టింది... పెరిగింది... బతికింది... బతకతా ఉండేది అంతా ఈ రోడ్లమిందనే కదా! ఏవి జల్మాలో! యదవజల్మాలు... సిగ్గా సెరవులేవి జల్మాలు. కడకు ఆడదాన్తో లచ్చటా ముచ్చటా తీర్చుకోవాలంటే కూడా ఈ రోడ్లేగతి! సీసీ! ఈ కనాగష్టమైన బతుకుల కంటే నార్లేనిజీవాలే మేలు"

ముత్యాలు ఆలోచనలతో నిమిత్తం లేకుండా ట్రాన్సిస్టర్లో పాటకు పల్లవి పల్లవిస్తూ ఉంది. ఆ ట్రాన్సిస్టర్ తనకు తెలియని గమ్యాన్ని ఏదో ఉపదేశిస్తున్నట్లుంటే దృష్టినంతా కేంద్రీకరించినాడు. శ్రద్ధగా వింటున్నాడు.

"ఏంది మావా? పేపే పనిడ్చిపెట్టి శానా శ్రద్ధగాయింటా ఉండావే? రేపెప్పుడైనా రేడియోలో పాటేవన్నా పాడబోతావా?"

అక్కడక్కడా తిరిగి సందెడు టైరుముక్కల్ని ఏరుకొని వచ్చి ముత్యాలు పక్కన కుప్పపోస్తూ అతడి పెండ్లాం ముత్తమ్మ అడిగింది కొంటెగా చూస్తూ!

"ఆ పాడ్తా! పాడ్తా! నువ్వు కూసోనిందువులే!"

"ఎప్పుడు మావా? అంత బాగ్గెం?"

"దానికేవుందే? మన వెప్పుడనుకుంటే అప్పుడే!"

"అయితే ఉందుమావా? కొత్తబ్రేటైనా కొని తెచ్చుకుంటా!"

"ఇదేనే నీతో వొచ్చిన బెడద, లేడికి లేసిందే పరుగంటే ఎట్లా?"

అయితే ఇంకెప్పుడు మావా?

"ఈ జల్మంలో కాదులేయే పిచ్చిమొకవా!"

"ఇంకొక జలమ్ముండాదని మనకేం దెల్సు మావా?"

"నువ్వు జెప్పేది మరీ అరుసోద్దెంగా ఉండాదే? పెప్పే వాళ్ళంతా తెల్సే సెప్తా ఉండారా?"

"తెల్సిసెప్పినా తెలవకుండా సెప్పినా సెప్పే వోళ్ళు సెప్తే సెల్లిపోతుంది మావా!... నువ్వూ నేను సెప్తే నవ్విపోరా?"

"నవ్వితే నవ్వనీ! ఎడిస్తే యాడవనీయే! మనకెందుగ్గానీ... ఇప్పుడు మనబతుక్కత సూడే!"

"మన బతుక్కేం మావా? మనరెక్కల కష్టం మనకుండాది"

"మన రెక్కల కష్టం మనకే మిగిలేటిగా ఉంటే ఈ బాధంతా ఎందుకే?"

"ఈ పొద్దులేసివేళ ఎవోగానీ మావా? నువ్వు మాట్లాడ్తా ఉండేది శానా ఇచ్చిత్రంగా ఉండాది"

"ఇచ్చిత్రవూలేదు. పచ్చిపుల్సూలేదు. కుట్టేవోడ్కి కష్టం. అమ్మేవోడ్కి లాబవే?"

"ఇది మనపని అదివాడి పని"

మన పని మనం శాస్తా ఉండాం. వాడి పని వాడు శాస్తాఉండాడు. అయితే మనం సెట్టుకిందనే ఉండాం. వాడు మేడల్లో ఉండాడు"

"వాడు మేడల్లో ఉండేదీ న్యాగిటే మనం సెట్టుకింద ఉండేదీ న్యాగిటే? మన బతుక్కేంమావా? నువ్వు రాజా! నేను రాణి! అనుకుంటే పన్జేసుకుంటాం. లేకుంటే కాళ్ళు సాపేస్తాం!"

"అవునే! నువ్వు రాణి, నేను రాజా! ఇంకేం? పల్లకెక్కెద్దాం!?"

"దానికేవుండా దెక్కెయ్యచ్చు మావా! అయితే మళ్లీ దిగిమొయ్యాల్సింది మనవే గద మావా? మనకు పల్లకులొద్దు. పరుపులొద్దు. కడంతకాలం ఈ సెట్లకిందిట్లానే కడతేరిపోతేసాలు"

"ఈ సెట్టుకింద బతుకుల్నే వద్దంటా ఉండారే?"

"ఎవురు మావా?"

"అద్దోయినేయను. ఆ పాటినే!"

"ముందుసూపు కలిగినువ్వూ
మురికి గుంటలే పూడ్చుకుంటే
ముచ్చటైన ముత్యాల పందిరై
బతుకు కొక్క గుడిసెదక్కుతుంది!"

చరణం పూర్తి అయింది. చరణం పూర్తికాగానే మళీ. పాటకు పల్లవి వినిపిస్తాంది.

"నిజవే గదంటే? సెప్పు నువ్వే సెప్పు సీవకుండా దొకపుట్ట. పిన్న గువ్వకుండా దొకగూడ. ఎలిక్కి కూడా ఒకబొక్కుండాది గదే? మనకే వుండాదే?

"దేవుడిచ్చిన సెట్టునీడ!"

"రేపు దొరలొచ్చి తైయ్‌రా కొడకా అంటే?"

"ఇంకొకసెట్టు ఎదురుసూస్తా ఉంటుందిలే మావా?"

"ఈ సెట్టుకాకపోతే ఆ సెట్టు. ఆ సెట్టుకాకపోతే ఈ సెట్టు. ఇట్లా ఎల్లకాలం సెట్లకిందెందుకు బతకతారు? యాడైనా మిట్టాగ్రటా సదరం జేసుకోని గుడిసేసుకోమంటా ఉండారే?"

"ఎవురు మావా?"

"ఇయ్యెరవదాకా రేడియోలో పాడిన పాటేందే?"

"రేడియోలో పాడిన పాట్నా! నేనింకా ముత్తేలమ్మో మూలస్తానమ్మో కల్లోకొచ్చి సెప్పినారేమో అనుకుంటి"

"అనుకుంటావ్? అనుకుంటావే! రేడియోలో పాటంటే నీకంత లలుసైపోయింది కదే?"

"రావరావ రేడియోలో మాటన్నా, పాటన్నా ఎగతాళిజేస్తే నాతల ఎయ్యిముక్కలై పోదా? మావా! నాకు తెలియకుండా అడగతా వుండా ఈ రేడియోల్లో సెప్పేదంతా జరగతా వుండాదంటావా?"

"ఎందుకు జరగదే ఫ్రిమొకవా? జరక్కపొయ్యేటట్టుగా ఉంటే ఎందుకు సెప్తారే?"

"మావా! వాళ్ళేందో వొరగ బెట్టేసినట్టు సెప్తానే ఉంటారు. మనం ఇంటానే ఉంటాం. ఇంటా ఊరికే వుంటావా? లేదే? కలలు కంటావుంటావ్! కలలేదైనా

రాత్రయ్యేకుందికి పుట్టసేరు కుంటుంది. గువ్వకూడా అంతేకదా? కడుపాత్రం. యాడేడ తిరిగినా ఎట్టెట్ట తిరిగినా పొద్దుకుంకే కుందికి గూడుసేరు కుంటుంది. కానీ నా బతుకట్లా కాకపాయెనె! పుట్టింది... పెరిగింది...

విజవవతాయాపాడా? అందుకే వాళ్ళట్లానే ఉంటారు. మనం ఇట్లానే ఉంటాం''

''అయితే ఇప్పుడేం జెయ్యాలంటావ్?''

''ఏంజెయ్యాల్సిన పన్లేదు. పొగులు మాట్లు పనిన్చేటు. రేత్రిమాట్లు నిద్దరపన్చేటని తెల్సుకోని మన పని మనం సేసుకుంటే సాలు!''

ముత్తమ్మ వైపు చూస్తూ ముత్యాలు ముసిముసిగా నవ్వినాడు.

''ఎందుకు మావా నవ్వతా ఉండావే?''

''నీతి బోదకాలు చేస్తావుంటే?''

ఆ పన్జేసేది నేనుగాదు మావా! అప్పుడప్పుడు నీ దగ్గిరికొచ్చి కతజెప్తా సినిగిన సెప్పులు కుట్టించుకుంటాడే అయ్యోరు! ఆయన కతజెప్పేది. ఆయన ముందర నువ్వున్నా కూసో! నీ ముందరాయున్నన్నా కూసోబెట్టుకో!''

ముత్యాలు నోరు మూతపడింది. దృష్టి ట్రాన్సిస్టర్ వైపునుండి పనిమీదికి మళ్ళింది. అలవాటు పడిన చేతులు.



వాటిపని అవి చేసుకొంటున్నాయ్. కానీ—ముత్యాలు మనస్సు మాత్రం మనస్సులో లేదు.

"పరుల పంచలే తరిమికొట్టే
పరిగెత్తిపొయ్యే పిరికోడా!"

మాటమాటికి ఎవరో ఎత్తిపొడుస్తున్నట్లుగా ఈ మాటలు చెవుల్ని తూట్లు పొడుస్తున్నాయి. ఆలోచనా తీవ్రతలో పనిజోరుగా సాగుతూఉంది.

అప్పుడే పొద్దువాటారింది. వెలుతురు ఉండగానే అంత ఉడకేసుకొందామన్న ప్రయత్నంలో పడింది ముత్తమ్మ!

ట్రాన్సిస్టర్‌లో పాటలు వినిపిస్తున్నాయ్. అవి సినిమా పాటలు. ముత్తమ్మ మైమరచినట్లు వింటూ ఉంది. ఆమె ఎండిన పెదవుల మీద కూడా తెలినవ్వులు మిలమిల లాడుతున్నాయి. వాటి ప్రభావం అంతగొప్పది మరి! కానీ ముత్యాలు చెవుల్లో మాత్రం ఆ పాటే! చీమకొకపుట్ట ఉన్న చిన్న గువ్వకొక్క గూడున్న తనకొక గూడు మాత్రం లేదని ఎత్తి పొడిచిన పాటే చెవుల్లో గింగురుమంటూ ఉంది.

ఎవరో తన సంసారాన్ని పగబట్టి మేడలోనుండి చెట్టు నీడలకు గెంటేసినట్లు బాధపడిపోతున్నాడు. ఎంత ఆలోచించినా ఎవరా పనిచేసినారో అతని మనస్సుకు తట్టలేదు. అయితే ఎవరి ప్రమేయం లేకుండా తనకు తానుగా చెట్టుకిందికి మాత్రం రాలేదు. రాదు కూడా. అయితే అట్లా రావడానికి కారకులెవరు?

అదే తోచలేదు ముత్యాలుకు!

అతని గుండెలు కుతకుత ఉడుకుతున్నాయ్!

కూటికుండలో ఎసరు సలసల కాగుతూంటే ముత్తమ్మ ఏరిపించిన బియ్యాన్ని ఎసట్లో వేసింది. కుండమీద మూతపెట్టింది. అయితే మంటలేకనే కుతకుతా ఉడుకుతున్న ముత్యాలు గుండెలపై మూతపెట్టలేక పోయింది.

అతడి చేతిలో 'ఆరె' 'కసక్ కసక్' మని చెప్పులోకి దిగపడ్తూ ఉంది. తన బతుకును చెట్టుకిందికి నెట్టినవాడు కనిపిస్తే వాడి గుండెల్లో కూడా ఇట్లానే దిగపడ్తానన్నట్లుగా!

కాలం గంతులు వేస్తూ ఉంది తనకేమీ పట్టనట్లుగా!

ఆ బాటమీద కార్లు మోటార్లు పంతాలమీద పరుగిడుతున్నాయ్. లారీలు పోతున్నాయ్. లాగలేక లాగుతుండే లాగుడుబండ్లు పోతున్నాయ్. రిక్షాలు పోతున్నాయ్. సైకిళ్ళు పోతున్నాయ్— అన్నీ కలిసి ముత్యాలు మొగాన దోసెడు దుమ్ముకొట్టి పోతున్నాయ్!

అలవాటుపడిన మొగం వాడిది. దుమ్ముకు ధూళికీ జడిస్తే కడుపుల మీదికి తడిగుడ్డలు తప్పవని వాడికి బాగా తెలుసు! అయినా ఉన్నట్లుండి వాడిబుర్రలో దూరిన కొత్త ఆలోచన మాత్రం బుర్రను తొలుస్తూ ఉంది.

సేద్యగాడికి కూడా ఒక మగబిడ్డనా? అన్నట్లు చెట్టు కింది ముత్యాలుక్కూడా ఇంత చైతన్యం వస్తే భరించలేనట్లుగా కర్మసాక్షి కనుమరుగైనాడు.

ముత్తమ్మ కూడువండిన పొయ్యిమీదనే అంతకూర వం డింది. కాళ్ళు చేతులు కడుక్కొనింది. కూటికుండను, కూరచట్టిని చెట్టుచాటుకు చేర్చింది.

ముత్యాలు పనిముట్లను తోలుసంచిలో భద్ర పరచినాడు. ఆ పూటకు పని ఆపి పైకిలేచినాడు. ఒళ్ళు విరుచుకొంటూ ముత్తమ్మవైపు ముద్దుగా చూసినాడు.

"మావా? నువ్వేవీ అనుకోనంటే ఒకమాటడగనా?"

ముత్తమ్మ వైపు వింతగా చూసినాడు ముత్యాలు.

"ఎందుకు మావా అంతయింతగా మాస్తా ఉండావే?"

"ఈ పొద్దు నువ్వు మరీయింతగా అడగతా ఉంటే!"

"అదిగాదు మావా! పొద్దు గూకులు వంచిన తలెట్లా ఎత్తకుండా రెక్కలు ముక్కలేసుకుంటావుగదా? అంతసెవటోడ్సి సంపాయించిన దుడ్లు ఆడసెల్లింపక పోతే నిద్దరపడ్తామావా?"

"ఈ పొద్దుట్నుంచి నేనింక తాగబొయ్యేదిలేదే?"

"సత్తెంగానా మావా?"

"నీమిందొట్టే!"

ముత్తమ్మకు ఆ మాట కొత్తగా వినిపించింది. నమ్మశక్యం కాలేదు. తాగుబోతోడిమాట పొద్దుగుంకితే నీళ్ళ మూట అని అంటారుకదా అయితే ఈ మాట నమ్మవచ్చునా అని సందేహించింది. అయినా తాను తలవం చి తాళికట్టించుకొన్న నాటినుండి చూస్తూనే ఉంది. ముత్యాలు ముచ్చటకైనా ఆడిన మాట తప్పలేదు.

ఆ మాట మనస్సులో మెదిలేసరికి ముత్తమ్మ వొళ్ళు పులకరించింది. అమాంతంగా ఎగిరి ముత్యాల్ని వాటేసుకొని ముద్దుల్తో ముంచెత్తాలనుకొనింది. ఉండేది చెట్టునీడ అని తోచేసరికి అడుగుముందుకు పడలేదు. అప్పుడు మాత్రం ముత్తమ్మ కూడా ముచ్చటపడి ముసిముసిగా నవ్వుకొనింది. తమకూ ఒక అందాల మేడ కాకపోయినా అడ్డంగా ఒక గుడిసె ఉంటే ఎంత బాగుండునో అని!

"ఏందే? ఎర్రి మొకవా? నీకునువ్వే నవ్వుకుంటూ ఉండావే? నవ్వు... నవ్వు! నవ్విన నాపసేను పండిన్నాటిగ్గదే నీ మొగుడి గొప్పతనం తెల్సేది!" అంటూ ముత్యాలు ముందుకు నడిచినాడు.

అతడు నడుస్తుంటే నడకలో ఒక పట్టుదల... చూపుల్లో ఒక నిర్ణయం— ముత్యాలు తిరిగి చూడకుండా ముందుకే నడుస్తున్నాడు.

"పొద్దుగూట్లో పడ్తానే నోట్లో అంత సుక్కపడకపోతే ఇలఇల్లాడిపొయ్యే మణిసి ఇంతగా మాట్లాడ్తా ఉండాడే? ఈ పొద్దుట్నుంచి తాగబొయ్యేదిలేదని నా మిందొట్టేసినాడే! నిజవయితే ఇంకేవబ్బా? ఇంకైనా కడుపుజూపి పిలకాయిలకంత కూడుపెట్టచ్చు" అని ఆలోచిస్తూ చెట్టు బోదెకు చేరగిలపడింది ముత్తమ్మ.

అంతవరకు ఆ చెట్టుకింద బొమ్మరిల్లు కట్టుకొని ఆడుకొంటూ ఉండిన పసిపాప ఉన్నట్లుండి ఆ బొమ్మరింటని తుడిచేసింది. పరుగెత్తుకొంటూ వచ్చి చెట్టుకు చేరగిలపడిన ముత్తమ్మ మీద అమాంతంగా వాలపడింది. 'ముత్తమ్మ కూతుర్ని గుండెల కదుముకొనింది. తల్లిగుండెల్లో తపన ఆ పసిగుడ్డకేం తెల్సు? తనకు దొరికిన అవకాశాన్ని తాను హాయిగా అనుభవిస్తూ ఉంది తల్లి ఎదమీద వాలి!

ముత్తమ్మ ఆలోచనలు ఒక కొలిక్కి రాకుండా కొనసాగుతూనే ఉన్నాయ్! ఆ అమ్మాయికంటే పెద్దవాళ్ళు ముగ్గురూ కొడుకులు.

అందరికంటే పెద్దవాడు బస్టాండులో, రైల్వేస్టేషన్‌ల్లో




కాకిలాభం


"మా ఆయన ఢిల్లీ నుంచి చిలుకను తెచ్చారు. పిచ్చి ముండ. భలే మాట్లాడుతున్నదనుకో!" ఆనందంగా చెప్పింది సీత.

"మా ఆయన వాళ్ళ ఊరినించో కాకిని తెచ్చారు. దానివల్ల బోలెడు లాభం వస్తున్నది. అందరి ఇళ్ళలో చెంచాలు గిన్నెలు తీసుకొచ్చి మా ఇంట్లో పడేస్తుంది." సంబరపడిపోతూ చెప్పింది లక్ష్మి.

—పి.హిమజాదేవి
(చిలకలూరిపేట)

డాక్టర్





ఎలా

"అతడ్ని ఒకే ఒక గుద్దుతో ఎలా చంపగలిగావ్?" ఆశ్చర్యంగా ప్రశ్నించాడు జడ్జి.

"ఎలా చంపేను ఇప్పుడే ఇక్కడే చూపించమంటారా యువరానర్?"

ఆవేశంగా అడిగాడు ముద్దాయి పిడికిలి బిగించి.

—పి.హిమజాదేవి

(చిలకలూరిపేట)

బూట్ పాలిష్ చేస్తున్నాడు. తమ బతుకు కొంత పాలిష్ అవుతుందన్న ఆశతో. రెండవవాడు మూటలు మోస్తున్నాడు తండ్రి మోస్తున్నమోత కొంత తగ్గించాలని. మూడవ వాడు ఒక పెద్ద చెప్పుల ఫ్యాక్టరీలో పనినేర్చుకొంటున్నాడు కులవృత్తికి వారసుడు కావాలని!

పొద్దుకుంకితే అందరికీ ఆ చెట్టునీడే శరణ్యం.

ముత్యాలు ఎక్కడికి పోయ్‌నాడో? ఎందుకు పోయ్‌నాడో? ఎప్పుడొస్తాడో? ఎమో? అని ఆలోచిస్తూ ముత్తమ్మ కొడుకుల కోసరం ఎదురుచూస్తూ ఉంది.

ఎవరికోసం ఎదురు చూడకుండా కాలం గడిచిపోతూనే ఉంది.

ముత్తమ్మ ఎదమీద వాలిన పసిపాప అట్లానే కిందికి జారి తల్లితొడ తలగడ కాగా ఎప్పుడో కన్నుమూసింది. అప్పుడు ఒక్కొక్కరుగా ముత్తమ్మ ముగ్గురు కొడుకులు చెట్టుకిందికి చేరినారు. ఆ పూట సంపాదన అమ్మచేతుల్లో పెట్టి ఆమె పెట్టింది తిన్నారు. ఆ తర్వాత ముగ్గురూ మూడు దోవలైనారు. ఈ విశాల ప్రపంచంలో పడుకోవడానికింత స్థలం దొరక్కపోదులే! అన్న ధీమాతో.

అంతవరకు పలచబడిన రోడ్డుమీద ఉన్నట్లుండి మనుష్యులు 'బిలబిల' నడుస్తూ ఉంటే మొదిటాట కూడా ఇడ్సిపెట్టేసినారే ఇంకా యాడికిపోయినాడబ్బా ఈ మొగోడు!' అని ముత్తమ్మ ఎదురుచూస్తూ ఉంటే అప్పుడు ముత్యాలు కాళ్ళీడ్చుకొంటూ చెట్టుకిందికి చేరినాడు.

"ఏ సినిమాకు పొయ్యుంటివి మావా?"

"ఆ మన బతుకుల కదొగిటే తక్కువ!" విసుక్కున్నాడు ముత్యాలు.

"నిద్దరపడక లేసింది మొదలుకొని సూస్తా ఉండా. నీ కతేవీ అంతుసిక్కలా? పోతే పొయ్యింది కానీ నువ్వింత ముద్ద తిను" ముత్తమ్మ ముద్దుముద్దుగా పలికింది.

ముత్యాలు కాళ్ళూచేతులు కడుక్కొని కూర్చున్నాడు. ముత్తమ్మ కంచం ముందుపెట్టింది. అన్నం వడ్డించింది. ముత్యాలు వంచిన తలెత్తకుండా తింటున్నాడు!

ముత్తమ్మ కేం మాట్లాడాలో పాలుపోలేదు. మాట్లాడకుండా నోరుమూసుకొని కూర్చోవడానికి వీలుకావడంలేదు అందుకే.

"యియ్యేరవదాకా యాడికి పొయ్యుంటివి మావా?"

"ఇయ్యాళతో ఈ సెట్టుకు మనకు రుణం తీరిపొయ్యిందే!"

"నేనడిగేదేంది? నువ్వు సెప్పేదేందే?"

"అదేనే ఈ రేత్తిరితో ఈ సెట్టుకూ మనకూ రుణం తీరిపోతిందే!"

"ఇదేవన్నా బాగుండాదంటావా?"

"బాగలేదు కాబట్టే కదా ఈ పజ్జేస్తా ఉండేది!"

"ఇంతకాలం బాగుండింది. ఇప్పుడెట్లా బాగలేకుండా పోతింది?"

"నన్నేవన్నా అంత తిన్నిస్తావా? లేక పోతే నీదెప్పుళ్ళే తినిపిస్తావా?"

ముత్తమ్మ మూతిముడుచుకొని కూర్చొనింది. ముత్యాలు వంచిన తలెత్తకుండా గబగబ నాలుగు మెతుకులు మింగినాడు. చేతులు కడుక్కొన్నాడు. మారు మాట్లాడకుండా వెళ్ళి చినిగిన సంచి పట్టమీద చిన్నారి కూతురు పక్కన కూర్చున్నాడు. ఏదో ఆలోచిస్తూ అట్లానే వెల్లికిలా పడుకొన్నాడు. పైకి చూస్తూ ఉంటే ఇంతకాలం తమకు నీడనిచ్చిన చెట్టు కనిపిస్తూఉంది. మనస్సు బాధగా మూలిగింది. ఆ చెట్టు కొమ్మ సందుల్లోనుండి చూస్తూంటే ఆకాశం విశాలంగా కనిపిస్తూ ఉంది. ఆకాశంలో చుక్కలు. తన ఆశలకు అద్దం పట్టినట్లుగా మినకుమినుకు మంటున్నాయ్!

ముత్యాలు గుండెల నిండుకు తృప్తిగా గాలి పీల్చుకొన్నాడు!

ముత్తమ్మ అంత ఎంగిలిపడింది. కుండా చట్టీ కడిగింది. చెట్టుబోదె మాటులో ఒకదానిపై ఒకటి బోర్లించి పెట్టింది. వచ్చి మగనిపక్కన కూర్చొనింది.

"మావా? నా కడుపులో ఎందో సెయ్యేసిదేవినట్లుంది మావా?"

"ఎందుకే?"

"రొండోవోడు కడుపులో పణ్ణప్పుడు గద మావా మనవీసెట్టు కిందికొచ్చింది. లచ్చణంగా నలుగురు పిలకాయిలైనారు. సన్నీళ్ళకు ఏన్నీళ్ళుగా వాళ్ళూ అంతో ఇంతో సంపాయిస్తా ఉండారు. కలిసొచ్చిన సోట్లోనుండి కాలుపెరుక్కొని పోవాలంటే నాకేవో అదొక మాదిరిగా ఉండాది మావా?"

"వొసే పిచ్చిదానా! ఇయ్యేరవదాకా ఊరంతా తిరిగిందెందుకని?"

"నాకేం దెల్సు మావా?"

"ఇంతకంటే మంచి సోటెతికి పట్నానే?"

"యాడ మావా?"

"బస్టాండ్ పక్కన్నే... ఇదే మాదిర సెట్టు... ఇంకా కొంచెం పెద్దది కూడా. ఎదురుగుండా సిల్మాకొటాయి... ఆపక్కా ఈ పక్కా ఓటళ్ళు... ఇరవైనాలుగ్గంటలూ ఇసికేస్తే రాల్ని జనం..."

"ఈడ మాత్రం మనకేం తక్కువయింది మావా?"

"తక్కువని కాదే తిక్కమొకం దానా? సెట్టుపక్కన్నే బీడుండాదే! మోకాట్లోతు గుంతలు... మిట్టలూ... ఆ గుంతల్నిండుకూ జల్దారి నీళ్ళు— పందులు పొల్లాడ్తా ఉండాయ్! దాన్నట్లా సదరం సేసుకోని గుడిసొకటేసుకుంటే..."

"అదయ్యే పనేనంటావా మావా?"

"ఆదిలోనే అపశకునం కూతలు కుయ్యొద్దని నేనెన్నిసార్లు మొరగాల్నే? ఈ గోకుడు గొడవ పళ్ళేక సస్తా వుండా!"


"పీకినా గోకినా నీ మేలు కోరేకదమావా? ఆ పూట కాపూట జానడు పొట్ట పూడ్చుకుండేదే గగనవై పోతావుంటే మోకాట్లోతు గుంతలు పూడ్సి మొలెత్తు గోడలు పెట్టుకుండేదంటే మాట్లా మావా?"

ఇద్దో ఇట్లా మాటకు మాట మాట్లేదేది విలిపేస్తేనే మన బతుకులు బాగవ్వబొయ్యేది" ఆ మాటతో

ముత్తమ్మ మనస్సు చివుక్కుమనింది. తల తనంతట తానుగా వాలిపోయింది. ఎవరికీ వొదగకుండా తనలాగా చీదరింపబడినట్లు పడివున్న చిన్నపుల్ల కంటపడ్తే చేతికందుకొనింది. నేలమీద పిచ్చిగీతలు గీస్తూ ఉంది వౌనంగా!

"ఇద్దోయిదీవర్స. ఇట్లంటే అట్లా! అట్లాంటే ఇట్లా!

ప్రేమ



ఎట్టానీతోయేగేది!''

లేదులే మావా? సెప్పు. ఇంటా వుండాల్నే!''

"దిన దినానికి ఊరెంతో మారిపోతా ఉండాద. మారిపోతావుండే వూర్తో కల్సి మణుసుల బుద్దులూ మారిపోతా ఉండాయ్. యాడజూసినా పాతమిద్దెల్ని పగలగొట్టి కొత్తమిద్దెలు కట్టుకుంటా ఉండారు. పగలగొట్టి ఈదుల్లో కుప్పబోసిన మట్టిని రాళ్ళరప్పల్ని ఊరవతలికి తోలేదాని క్యారి బండికి పదిరూపాయలు. నీ ముగ్గురు కొడుకులు మూడు తట్టలు... నువ్వూ నేను సెరొక తట్ట రేత్రి పూట సేతికెత్తుకుంటే ఎంతసేపే? కూలికి కూలీగిట్టుతుంది. గుంతలూ పూడ్తాయ్!''

ముత్తమ్మ నోరే కుట్టేసినట్లు మౌనంగా వింటూ ఉంది. ముత్యాలుకు ఆ మౌనాన్ని భరించడం కష్టంగా ఉంది. జాము రాత్రి దాటింది. వాతావరణం ప్రశాంతఙ్గా మారింది. అలసిసొలసిన ఒంటిమీద గాలులు హాయిగా సోకుతున్నాయ్. చెట్టుకొమ్మలు ఊగుతున్నాయ్!

ఉన్నట్లుండి కిలకిల నవ్వింది ముత్తమ్మ!

"ఎందుకే ఆ నవ్వు?''

"మావా! మనకు పెండ్లెప్పుడయిందో కూడా గ్యాపకం లేదు. ఆ పెండ్లినాడు తలంబ్రాలు పోసుకునే దానికి తవ డు బియ్యానికి నోసుకున్నావో లేదో కూడా తెల్దు. కాన్నీ ఈ పొద్దీసెట్టు మాత్రం మావా...''

"ఆ ఈ సెట్టు మాత్రం...''

"నేను పొయ్‌లేసన్ని తలంబ్రాలు పోసింది సూడు మావా నెత్తిమీద!''

ముత్యాలు ముసిముసిగా నవ్వుతూ తలమీద తుడుముకొన్నాడు. చెట్టు రాల్చిన పువ్వులు, చేతికి తగిల్తే తీసుకొన్నాడు. వాటివైపు మురిపెంగా చూస్తున్నాడు.

"ఇట్టాంటి సెట్టొదిలిపెట్టి పొయ్యేదెట్లా మావా?''

"ఇదంతా పెట్టుకుంటే అవుతుందంటే? గాలికి సెట్టూగింది. పువ్వులురాల్నాయి. అదంతేకానీ ఇంతకూ మన అయిడియా ఎట్టుండాదే?''

"బెమ్మాండంగా ఉందిలే సెప్ప మావా!''

"...దినానికి మూడ్రుపాయలకు తక్కువ లేకుండా తాగతా ఉంటినా? ఇప్పుడు మానేసినా! నెలకెంత మిగుల్తుందే? నూర్రూపాయలు. ఒకపూట తిని ఒకపూట తినకుండా కొంచెం ఓపిక పడ్తే నాలుగుమాసాలు... పది వాసాలు... అంత బోద కసువు ఒక గుడిసేసుకోలే వంటే?''

"ఎందుకేసుకోలేం మావా? సెప్పినట్టు సెయ్యాల్నే కానీ సెస్తే ఏ వుండాది? బెమ్మాండంగా యేసుకోవచ్చు.''

ఆ మాటతో ముత్యాలుకు ఎక్కడలేని కెంపు పుట్టు కొచ్చింది.

"పెనువూరు ముత్తేలమ్మ సాచ్చిగా... సెంద్రగిరి మూలస్తానమ్మ సాచ్చిగా... ఆ ఏడుకొండలోడి సాచ్చిగా నీ సాచ్చిగా నెలతిరిగే లోపల కడగాల్లెయ్యకపోతే...''

ముత్తమ్మ చివుక్కున తలెత్తింది. ఆ నోటినుండి మాట ఎంత దురుసుగా వస్తుందో తనకు తెలుసు. అందుకే గబుక్కున అరచేత్తో అతని నోటిని మూసింది''

ముత్యాలు ఆప్యాయంగా ఆమె నడుముపై చెయ్యి వేసినాడు. అట్లాగే పక్కలోకి లాక్కొన్నాడు.

ఆ రోజు తెల్లవారింది!

ఆ చెట్టుకింద కాదు బస్టాండ్ పక్కన చెట్టుకింద!

* * *

అంతవరకు లోకం మొగాన దట్టంగా మసిపూసిన చీకటి రక్కసి తూర్పు దిక్కునోటికి తాంబూలమయింది. ఆశ తీరాన మిత్తే అందాన్ని సంతరించుకొన్న పెదవుల్లా తూర్పుదిక్కు వెలిగిపోతూ ఉంది. చెట్లమీద కాకమ్మలు లోకంలో 'అఆ'లు నేర్వని కాకారాయుళ్ళకు 'కాకాలు' పట్టడం నేర్పడానికి కదుల్తున్నాయ్. బస్టాండ్‌లో వస్తూపోతూ వున్న బస్సుల రొద... జనం గోల... గోలగోలగా ఉంది.

ముత్తమ్మ కోడికూత వేళకే నిద్రలేచింది. తలంటి స్నానం చేసింది. పరిటలు కొట్టి పాతదైపోయినా పెండ్లినాడు కట్టిన నారపట్టుచీరే సింగారించుకొనింది. తడారని తలనుండి నీళ్ళు బొట్లుబొట్లుగా పడ్తున్నాయ్— ముత్యాలు కన్నులనుండి కారుతున్న ఆనంద భాష్పాల్లా! ఆదరా బాదరా యింటిని అలికింది. ముగ్గులు పెట్టింది. ఆ ముందునాడు సాయంకాలం ముత్యాలు తెచ్చిన వేంకటేశ్వరుడి పటాన్ని నట్టింట పెట్టింది. పూలతో అలంకరించింది. దీపాన్ని వెలిగించింది. అయ్యవారు పెట్టిన లగ్నానికే సరిగ్గా పాలుపొంగించడానికి పొయ్యి రగిలిస్తూఉంది ముత్యలు హడావిడి చేస్తుంటే!



అందుబాటు

ఇన్సూరెన్స్ కంపెనీలో తన స్కూటర్‌ని ఇన్సూర్ చేశాడు ఇంద్రమోహన్.

"ఏదైనా ఏక్సిడెంట్ జరిగిన పక్షంలో ఎవరికీ (అడ్రసు) తెలియజేయాలి?'' అడిగాడు ఏజంట్.

"అందుబాటులో ఎవరుంటే వాళ్ళకి'' చెప్పాడు ఇంద్రమోహన్

—కె.భూపతి (తిరుమల)

బస్టాండ్‌లో టవర్‌క్లాక్ ఆరుగంటలు కొట్టింది. అందుకోసరమే కాచుకొని కూర్చున్న ముత్యాలు వేంకటేశ్వరుడి పటం ముందు 'టప్'మని టెంకాయ కొట్టినాడు. కర్పూరం వెలిగించి హారతిపడ్తున్నాడు. నాలుగు కాలాలపాటు తన సంసారం పాలు పొంగినట్టు పొంగాలని ముత్తమ్మ బిడ్డలతో కలిసి భక్తిగా మొక్కింది.

పొయ్యిమీద పెట్టిన పాలు పొంగి 'చుయ్!' మన్న శబ్దం వినిపించింది.

ముత్తమ్మ ముత్యాలు గుండెల్లో ఆనందం పొంగిపొరలింది'

చుట్టు గుడిసె.. ఆ గుడిసె ముందర పందిరి... ఆ పక్కన్నే నాలుగు తడికలు అడ్డంగా ఒక పెరడు రెండు నెలలు పడిన కష్టానికి ఫలితంగా కనిపిస్తూ ఉంటే. ఆ చెట్టు కింది బతుకులకు చెప్పలేనంత హాయిగా ఉంది.

వాళ్ళ ఆనందంలో వాళ్ళుంటే మునిసిపాలిటీ సైరన్ కూత చెవులు చిల్లులుపడేటట్లు వినిపించింది. 'అయ్యో అప్పుడే ఎనిమిదై పొయ్యిందేగెంట!' అని అనుకొంటూ ముత్యాలు ముగ్గురు కొడుకులు ఎవరి పనులకు వాళ్ళు ఎలబారుతూంటే వాళ్ళతో కలిసి ముత్యాలు కూడా ఎలబారినాడు.

"ఈ పొద్దొకపూట ఇంట్లోనే ఉండిపోరాదా మావా?'' అర్థింపుగా అడిగింది ముత్తమ్మ.

ముత్యాలు ముసిముసిగా నవ్వినాడు.


"ఎందుకు మావా నవ్వతా ఉండావే?''

"పొగులు మాటలు పని పన్నేటు. రేత్రి మాట్లునిద్దర పన్నేటని నువ్వే కదంటే సెప్పింది.

"ఏసిన పుల్లట్లా దాటని ఎంతమంచి మొగోడమ్మా?'' అన్నట్లుగా ముత్తమ్మ మూతి మూడు వంకర్లు తిప్పింది.

"ఇప్పుడు పన్నెటెందుక్కానీ రేత్రికి నిద్దరపన్నేటు సేసుకుందాం లేయే?'' అని కొనచూపు కోలలు

బంధువు





కొత్త పార్టీ

విలేఖరి అడిగాడో మాజీ మంత్రిని "మీరు కొత్త పార్టీ పెట్టడానికి కారణమేంటి?"

"మారటానికి ఇంకో పార్టీ లేదుగనుక" తాపీగా చెప్పాడు మాజీ మంత్రి.

—ఎం.వీరేశ్వరరావు
(అమలాపురం)

విసురుతూ ముత్యాలు గుడిసెనుండి బయటకి నడిచినాడు. మగని పట్టుదలకు ఆ మగువ గుండె తేనె పట్టే అయింది!

ముత్యాలు యధావిధంగా చెట్టుకిందికి చేరినాడు. నింపాదిగా కూర్చొని చెప్పులు కుట్టుకొంటున్నాడు. అనుకున్నది సాధించిన ఆనందంతో అతని గుండె గూడు విడిచిన పక్షిలా ఎగురుతూ ఉంది.

గుడిసె వేపు చూస్తాడు. తృప్తిగా గాలి పీల్చుకొంటాడు. గర్వంగా ఒక్కసారి మెడ పైకి లేస్తుంది. చిరునవ్వు పెదవులపై చిందులేస్తుంది. అంతలోనే చేతిలో పని చెవి పట్టి లాగుతుంది. తలవాలిపోతుంది. ఎడమచేతిలో దారం... కుడిచేతిలో 'ఆరె' పంతాలు పోతూంటే ముత్యాల సోలుపులా కుట్టుసాగిపోతూ ఉంది.

ఆ రోజు ముత్యాలుకు క్షణం ఒక యుగంగా గడుస్తూ ఉంది. ఎప్పుడు పొద్దుగూట్లో పడ్తుందా? వెళ్ళి గుడిసెలో పడ్తామా? అన్న తపన.

ఆ తపన గ్రహించినట్లుగా పొద్దుగూట్లో పడింది!

ముత్యాలు మూటాముల్లె సర్దుకొన్నాడు. పనిముట్లను తోలుసంచిలో భద్రపరుచుకొన్నాడు. చేతిలో మూట... చంకలో సంచితో పైకి లేచినాడు. ఒక్కక్షణం చూపులు గుడిసె వేపు నిలిచినాయి. శుక్లపక్షం. త్రయోదశి వెన్నెల. దశదిశలా చేటల్తో చెరిగిపోసినట్లుంది. అతనికి తెలియకుండానే కాళ్ళు తేలిపోతున్నాయ్ గుడిసె వేపు. గుడిసెను సమీపించేటప్పటికే ముత్తమ్మ ముసిముసిగా నవ్వుతూ ఎదురొచ్చింది. ఒక చేత్తో చంకలో సంచిని... ఇంకొక చేత్తో చేతిలో మూటను అందుకొనింది. ఇద్దరూ గుడిసెలోనికి నడిచినారు జంటగువ్వల్లా... ఒక్కరెమ్మను పూచిన రెండు పువ్వుల్లా!

ఆ పూట ముత్తమ్మ ముగ్గురు కొడుకులకు రెండు కూరల్తో కడుపులు చూసి అన్నం పెట్టింది. అప్పటికే ముద్దుల కూతురు తల్లిచేతి గోరుముద్దల్ని రుచి చూసి నిద్రపోతూవుంది. ముత్తమ్మ కొడుకులకు తలా ఒక రూపాయి చేతిలో పెట్టింది. 'సిల్మాకెల్లండ్రా!' అనింది. వాళ్ళ పలుపులు విప్పిన లేగదూడలే అయినారు.

ఆ తర్వాత ముత్తమ్మ ముత్యాలు ఎదురెదురుగా కూర్చున్నారు. ఆనందాన్నే అన్నంగా నంజినంజి తిన్నారు. గుడిసె వాకిలికి తడికె తలుపు అడ్డంగా పెట్టారు. పడుకొన్నారు. ఏ చెట్టుకిందనో అటొకరు... ఇటొకరుగా పడుకొనే వాళ్ళు ఇన్నాళ్ళకు... ఇన్నేళ్ళకు ఒకరి పక్కన ఒకరు పడుకొన్నారు. ఒకరి చేతుల్లో ఇంకొకరు నలుగుతూ పడుకొన్నారు— ఇద్దరి మధ్యా గాలి దూరనంత గాఢంగా". ఆ రోజు కూడా తెల్లవారింది.

అయితే అదేదో కొత్తగా కనిపిస్తూ ఉంది. ఆ వయస్సులో కూడా వాళ్ళకు!

* * *

"ఎవ్రరా లోపల?"

ఆ గద్దింపుతో అదిరిపడింది ముత్తమ్మ. చేస్తున్న పనిని చేస్తున్నట్లే వదిలిపెట్టి ఒక్క ఊపులో గుడిసె బయటికి వచ్చింది. వచ్చింది వచ్చినట్లే కదిలీ మెదలకుండా నిలబడిపోయింది. కంటిమీద రెప్పపడలేదు.

ఎదురుగా నలుగురు పోలీసులతో కలిసి ఒక ఇన్స్పెక్టర్! అల్లంతదూరాన రోడ్డుమీద పోలీస్ వ్యాన్!

ముత్తమ్మకు అంతా అయోమయంగా ఉంది.

ఒకసారి ఇన్స్పెక్టర్ వైపు... ఇంకొకసారి పోలీస్‌వైపు... మరొక సారి వ్యాన్‌వైపు..., చెట్టువైపు మార్చిమార్చి చూస్తూంటే—

"అట్లా చూస్తున్నా వేందే? ఎక్కడే నీ మొగుడు?"

డీజల్ ఇంజన్ కూతలాగా గీపెట్టింది ఇన్స్పెక్టర్ గొంతు.

ముత్తమ్మ గుండెలు అదిరినాయ్. పూరిగుడిసెకప్పు అమాంతంగా పైకెగిరినట్లయింది. ముత్తమ్మ పిచ్చి చూపుల్తో కలవడానికి కన్నీళ్ళు తొందరపడ్తున్నాయి.

"ఎవిటా చూపులు? నిన్నేనే అడిగేది?"

రెక్కమాని ముందరాగిన రైలుకూతలా రెట్టించిందా గొంతు.

తడారిన నాలుకలో పిడచగట్టిన పెదవుల్ని తడుపుకోవడానికి తంటాలు పడింది ముత్తమ్మ. మాటిమాటికి చెట్టు వైపు చూస్తూ చెట్టుకింద... చెప్పులు... కుట్టా... తుంచితుంచి చెప్పింది ముత్తమ్మ.

"పిలువ్ వాణ్ణిట్లా?"

పిలుపు అవసరం లేకనే ముత్యాలు అక్కడికి పరుగుల మీద వచ్చినాడు. ఇంటిముందర పోలీసు అవతారాలు కంటపడేసరికి!

"ఎరా ఎవ్రరా నిన్నిక్కడ గుడిసె వేసుకోమనింది?"

"రేడియో వాళ్ళయ్యా!"

ఆ మాటతో విరగబడి నవ్వుతున్నాడు ఇన్స్పెక్టర్!

అతడు ఎందుకట్లా నవ్వుతున్నాడో! అర్థం కాకుండా ముత్యాలు ముత్తమ్మ ఒకరి మొగం ఒకరు చూసుకొంటూ అయోమయంగా చూస్తున్నారు.

"ఆకాశవాణి అనుమతించిందనలేదు. అంతవరకు నయమే!"

ఆ వ్యంగాన్ని అర్థం చేసుకొనే స్థితిలో లేదు ముత్యాలు. పోలీసులు మాత్రం ముసిముసిగా నవ్వుకొంటున్నారు. అదీ వాళ్ళ డ్యూటీలో ఒక భాగమే అయినట్లుగా!

"గంట టైమిస్తున్నా కుండాచట్టీ చేతపట్టుకొని కుదురుగా బయటికి నడవండి. లేదా ఆ పని మావాళ్ళే చేయాల్సొస్తుంది"

"అయ్యా కడుపు గట్టి... కన్నగసొట్లుపడి..." కళ్ళనీళ్ళ పర్యంతంగా చెప్పకొంటున్నాడు ముత్యాలు. మధ్యలోనే మాట విరుస్తూ ఇన్స్పెక్టర్—

"మాతో చెప్పకొని ఏం ప్రయోజనంరా! వెళ్ళి ఆ రేడియో వాళ్ళతో చెప్పకో! వినకపోతే నష్టపరిహారానికి కావలిస్తే కోర్టు క్కూడా వెళ్ళు!"

ఎంత ఎకసక్కెమో ఆ మాటల్లో!

ఎగ్గొట్టుకొస్తున్న ఏడుపును దిగమింగుకొంటూ ముత్తమ్మ తట్టాబుట్టా బయటికి చేరవేస్తుంటే—

"నీకెందుకే అంతతొందర నీయమ్మా నాయాలి ముండా!" అని ముత్యాలు ముత్తమ్మపై విరుచుకపడినాడు. క్షణం ఆలస్యం చెయ్యకుండా పోలీస్ చేతిలో లాఠీ క్రూర ముత్యాలు వీపుపై విరుచుకపడింది. ఇంకొక బూట్‌కాలు ప్రబూట్‌లా ప్రవర్తించింది.

పాపం! ముత్యాలు 'అమ్మా!' అంటూ ఏనాడో ఏకాకిని చేసిపోయిన అమ్మను తలుచుకొన్నాడు.

మందు



అయితే ముత్తమ్మ అడ్డుపడింది.

"అయ్యాయ్యా! ఆయన్నేవీ అనకండయ్యా! నేనెప్పుడో నెత్తిన్నోరు బెట్టి మొత్తుకుంటే ఎవురేదుండాల్నో ఆణ్ణే వుండాలని సెప్తే యినకపాయ. ఇనక పొయ్యిందాని కిప్పుడనబవించాల్నోంది మాబోటి పేదోళ్ళు ఏం చేయగలుగుతారయ్యా. కొద్తే ఏడ్వేదప్పస్తే! ఈ ఇంద్ర భవనాన్ని ఖాళీజేసే దానికి గెంటెందుకయ్యా!" అంటూ ఆ ఇల్లాలు మాటల్ని కన్నీళ్ళతో కలిపింది. అయితే ఆడిన మాట తప్పలేదు.

అర్థగంటలోపుగానే మళ్ళీ చెట్టుకింది బతుకులు చెట్టు కిందికే చేర్నాయ్.

అర్థగంటకు మునుపు ఆ గుడిసె ముందరాగిన పోలీస్ వ్యాన్‌లో నుండి పోలీసులు దిగినారు. పోలీస్ వ్యాన్ అటు వెళ్ళేసరికి ఇటుగా వచ్చి ఆగిన వ్యాన్‌లో నుండి ప్లాస్టిక్ టిన్నులు దిగుతున్నాయ్. ఒకవైపు టిన్నులు పీపాలు దిగుతూంటే ఇంకొకవైపు పందిరికింద సేల్స్ కౌంటర్ తయారవుతూ ఉంది. సాయంకాలంలోపు గానే లగ్నాలతో ముహూర్తాలతో నిమిత్తం లేకుండా ఆ గుడిసె కెదురుగా మెయిన్‌రోడ్డుకు పక్కగా 'ప్రభుత్వ సారాయి దుకాణం!' అన్న బోర్డు వెలిసింది.

అయినా ముత్తమ్మకు, ముత్యాలుకు తొట్టె మరులు వీడలేదు. ఆ గుడిసె వైపు నిస్సహాయంగా చూసినంత సేపు చూసినారు. ఆ తర్వాత చూడలేక ముత్యాలు మోకాళ్ళసందున తలపెట్టి మూగగా రోదిస్తున్నాడు. చెట్టుబోదెకు చేరగిలబడిన ముత్తమ్మ అశోకవనంలో సీతమ్మ తల్లే అయింది!

ఈ గందరగోళానికంతా అతీతంగా అయిదేండ్ల పసిపాప అందాల బొమ్మరిల్లు కట్టుకోవడానికి హడావిడి పడ్తా ఉంది.

కర్మసాక్షి ఓర్వలేనన్నట్లుగా కనుమరుగైనాడు.

చిమ్మచీకటి కుండలతో ఎత్తిపోసినట్లు లోకాన్ని ముంచేస్తా ఉంది.

ముత్యాలు ఒక్క ఊపులో పైకి లేచినాడు. కన్నులు చింతనిప్పుల్లా మండుతున్నాయి. అటుఇటు చూసినాడు. లోకం తన పని తనదిగా సాగిపోతూ ఉంది. చెట్టుకిందికి చూసినాడు. ఏడ్చిఏడ్చి ఇక ఎడవడానిక్కూడా ఓపిక నశించి ముత్తమ్మ చెట్టుబోదెకు చేరగిలపడింది. చిన్నది తల్లిగుండెలకు బల్లిలా అతుక్కొని ఉంది. కొడుకులు ఇంకా చెట్టుకిందికి చేరలేదు. ముత్యాలు గబాలున వంగి సంచిలోనుండి చేతికందుకొన్నాడు. వడిశెల రాయిలా గుడిసె ముందరికి చేరుకొన్నాడు.

మూటవిప్పి ముడుపు చెల్లించి ముత్యాలు ముక్కుల దాకా తాగినాడు. గిరక్కున వెనక్కు తిరిగినాడు. తూలుతూ సోలుతూ నడుస్తున్నాడు. నడుస్తున్నాడే కానీ తన లోకం తనదిగా ఉంది.

ఆ లోకంలో లాఠీక్రరతో వీపున బాదిన పోలీస్ కనిపిస్తున్నాడు. బూట్‌కాలితో తన్నిన బూట్ అదోరకంగా చూస్తున్నాడు. ముత్యాలు కడుపు అగ్నిహోత్రమే అయింది!

."ఒరే! పోలీసోడా... నన్ను లాటీకట్టెలో కొట్తావేంట్రా? అది గూడా గొడ్డును కొట్టినట్టు! కొట్నావే అనుకో! ఆ కట్టెన్నువ్వెట్లా పట్టుకుంటా వుండావో తెల్సారా నీకు? ఒకసారి సూసుకోరా! పోనీ! ఎగిరి ఎడం కాల్తో తన్తివే! ఆ కాలికి బూట్సులు కుట్టించిదెవుర్రా? నీ కాలికి నేను సిడిస్తే నువ్వు నాతలమింద సిడ పీకేస్తావా? మీకంటే గొడ్లుమేల్రా! సచ్చినా నాజాతి కంత కూడుపెడ్తా వుండాయ్. నోర్లేని జంతువుమేల్రా! అవసరమైతేనే అపకారం సేస్తాయి. మీరట్లాకాదురా! కలిగినోళ్ళ కాళ్ళు పట్టుకుంటారు. లేనోళ్ళయితే మీసాలు మెలేస్తా జుట్టు వడేస్తారు. అవునుగదా? మాకెవురుండారు? ఈ కాలంలో బతికి బయట పడాలంటే కాకిగుడ్డలద్దన్నా వుండాల. కద్దరు గుడ్డలన్నా వుండాల. పసుపు గుడ్డలుంటే ఇంక అడిగే నా కొడుకే ఉండడు. ఏవీలేని మాబోటోళ్ళ గెతేం కావాలి? ఇద్దోయింతే! అవును. అయ్యోరు కట్టుకునేది కద్దరు గుడ్లే కదా? అవును కదయ్యోరా? నువ్వు పెట్టిన లగ్గణవేవాయ? నువ్వు జెప్పిన కతలేవాయ? అప్పుడెప్పుడో ఇరణ్య కసిపుడు ఈ లోకాన్నే సాపగా సుట్టకపోతే దేముడు పందవతారాన్నెత్తి రచ్చించినాడంటివే? ఆ పందికంటే ఈనంగా బతకతావుందావే? మరా దేముడేమైనాడు? సెపుయ్యో రాసెప్పు. ఓహో! కొండెక్కి కూసున్నాడా? కూసోని కండ్లు మూసుకోనుండాదా? లేకపోతే నిన్నగాక మొన్న ఊరంతా ఊరేగించెత్తక పోయ్ నెత్తిమింద బెట్నారే? కిరీటం! వజ్జిర కిరీటం దాన్లో అసలు వెన్నో? నకిలివెన్నో అంతుతేలక అల్లాడ్తా ఉండాడా?..."

నోటికి వచ్చినట్లు వాగుతూ పడ్తాలేస్తూ చెట్టుకిందికి చేర్నాడు ముత్యాలు.

"ఇరవై ఒకటో శతాబ్దారంభంలోనే మానవుడు చంద్రమండలం మీద స్థావరం యేర్పరుచు కోవడానికి తప్పకుండా వీలవుతుంది. ఈ అణుకేంద్రంలో శాస్త్రజ్ఞుల్లు అందుకోసమై అహోరాత్రులు కృషిచేస్తున్నారు అని అణు శాస్త్ర కేంద్రాధికారి మొన్న జరిగిన విలేకరుల గోష్టిలో తన విశ్వాసాన్ని వెల్లడించా రు."

ముత్యాలు రాకమునుపే చెట్టుకింది కొచ్చిన ముత్యాలు కొడుకు ఆన్‌చేస్తే ట్రాన్సిస్టర్లో వార్తలు వినిపిస్తున్నాయి.

ఎగిరి ఒక్క తన్నుతన్నినాడు ముత్యాలు!

చెట్టుబోదెకు తగిలి ట్రాన్సిస్టర్ ముక్కలు ముక్కలయింది.

ఆ దెబ్బతో 'మావా!' అంటూ ఎగిరి పడిలేచింది ముత్తమ్మ.

ముక్కలు ముక్కలైన ట్రాన్సిస్టర్‌లా ముత్యాలు ఆ చెట్టుకింద కుప్పగా కూలిపోయినాడు. మగని పరిస్థితి చూసి ఆ మగువ గుండె తరుక్కుపోతూ ఉంది. నా దగ్గర చేరింది. పక్కన కూర్చొనింది. తలనెత్తి తొడమీద పెట్టు కొనింది.

అప్పటికే ముత్యాలు మెడ నిలవడం లేదు. తేలగుడ్లు పడ్తున్నాయ్.

"మావా! మనం సెవటోడ్ని కట్టుకున్న గుడిసెను పెరుక్కున్నారే కానీ మనరెక్కల కష్టాన్నెవుడు పెరుక్కుంటాడు మావా! దీనికెందుకింత యిశారపడ్తా వుండావే?" ధైర్యం చెప్పడానికి ప్రయత్నించింది.

"పిచ్చిమొహవా? యిశారవా?... ఎందుకే యిశారం? ఎవైపోయిందని యిశారపడాల్నే? ఇదిగాకపోతే దాన్నెబ్బట్లాదింకొకటి. ఇయ్యాలవదాకా రేడియోలో సెప్పినారే? ఇన్లేదండే నిద్దరమొకవా?... యింగమందట మణుసులు సెంద్రమండలం మీద కూడా ఇండ్లు కట్టు కోవచ్చండ్నే! రేడియోలో... రేడియోలో సెప్పినారే? ఈ దెట్టా ఎనకబడిపోయ్ పడస్తావుందాం! ఆడివైనా ముందుగాపోతే... జానడు జాగా... అందుకే... ముందుగా... పోతా... అందరికంటే ముందుగాపోయ్ ఆడ... జాగా..."

ఎక్కిళ్ళమీద ఎక్కిళ్ళు... ఎడతెరపి లేకుండా వ స్తున్నాయ్. ముత్తమ్మ తలమీద తట్టింది. గొంతుమీద రుద్దింది. ఎదమీద నిమిరింది. మావా! మావా! అని పిలుస్తానే ఉంది. ఇంకెక్కడ మావా? తేలగుడ్లుపడినాయ్. పండ్లు బిగుసుకున్నాయి. తల ముత్తమ్మ తొడమీద వాలిపోయింది.

ముత్యాలు గుండెలపై బడి ముత్తమ్మ కాకిశోకంగా విలపిస్తా ఉంది.

"ఇన్స్‌పెక్టర్‌గారూ! చాలా థేంక్స్. మీ సహాయాన్ని జన్మలో మరిచిపోలేను... ఇంత సులభంగా పరిష్కరిస్తారని కలలో కూడా అనుకోలేదు. మంచి సెంటర్. వ్యాపారం కూడా బ్రహ్మాండంగా జరుగుతూ ఉంది. ఇప్పటికి ఉంచుకొండి. నెలసరి మామూలు మాములుగా చేరిపోతూ ఉంటుంది.

సారాయి కాంట్రాక్టర్ మూర్తి ఇన్స్‌పెక్టర్ బాలు చేతులు కలుపుకొంటున్నారు స్టేషన్‌లో!

పాలపుంతమీద ఒక ధూళిరేణువు 'ఫక్కు'మని నవ్వింది!

*

బాకీ

